


## ఫిబ్రవరి 15-21

# ప్రజా పాలన




# ప్రతి తండాకు బీటీ రోడ్డు

- బంజారాల దైవం, ఆధ్యాత్మిక గురువు, సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి వేడుకలు సంత్ సేవాలాల్ బంజారా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎంపీ బలరాం నాయక్, జగిత్యాల ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ ,గిరిజన సంఘాల నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..
- తండాలలో నివసిస్తున్న వారికి సరైన రోడ్డు సదుపాయం ఉండాలి..
- రాష్ట్రం లో ని అన్ని తండాలకు బీటీ రోడ్ లు వేయాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు.
- ప్రతి తండాలో ప్రభుత్వ పాఠశాల ఉండాలి.
- అన్ని తండాలలో గ్రామ పంచాయతీ భవనాలు, తాగు నీటి కోసం ట్యాంకులు ఏర్పాటు చేయాలి, సోలార్ పంప్ సెట్ లు ఏర్పాటు చేసి తాగు నీటి సరఫరా చేస్తామన్నారు.
- మీ చదువుకు ఏం కావాలో తనతో చెప్పాలని, ఆ విషయం తాను చూసుకుంటనని అన్నారు. సేవ చేయాలన్నదే తన ఉద్దేశ్యం అన్నారు.
- సమాజం లో వెనుకబడిన వారిని పాలనలో భాగస్వాములను చేయాలన్నదే తన ఆలోచన అన్నారు.
- జనాభాకు అనుగుణంగా పదవులు ఇస్తున్నామని, సమాజం లో వస్తున్న మార్పు ను గుర్తిస్తున్నామని తెలిపారు.
- నల్లమలలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం కోసం 20 ఎకరాల భూమి కేటాయించామని, వచ్చే జయంతి అక్కడే జరుపుకుందామన్నారు.
- గిరిజన సంప్రదాయాలు దెబ్బతినకుండా నిర్మాణాలు ఉంటాయని చెప్పారు.



## సీఎంను కలిసిన సింగరేణి సీఎండీ

**సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ జ్యోతి బుద్ధ ప్రసాద్ ఆదివారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి ప్రగతి కోసం పని చేయాలని ముఖ్యమంత్రి సీఎం బుద్ధ ప్రకాశ్ కు సూచించారు.**

**16 ఫిబ్రవరి | 2026**



## సీఎంను కలిసిన యాదగిరిగుట్ట ఈఓ

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవాని శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం నుంచి తెచ్చిన స్వామివారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

**17 ఫిబ్రవరి | 2026**

# బయో ఆసియా 2026 సమ్మిట్



- టెక్ బయో అన్ లిష్డ్ : ఏఐ ఆటోమేషన్ బయాలజీ రివల్యూషన్ అనే థీమ్ తో హైదరాబాద్ లోని మాదాపూర్ హైటెక్స్ లో బయో ఆసియా 2026, 23వ అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17, 18 తేదీల్లో జరిగింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ సదస్సును ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తంగా 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4000 మందికిపైగా ప్రతినిధులు ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..
- బయో ఆసియా తన పరిధి దాటి బయో వరల్డ్ గా మారుతోంది.ఈ సభను చూస్తుంటే.. బయోవరల్డ్ గా తెలంగాణ ఎదుగుతుందని చెప్పగలను.
- ఇటీవల మేము “తెలంగాణ రైజింగ్ 2047” విజన్‌ను ప్రకటించాం. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యం.
- విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం హైదరాబాద్ మంచి వాతావరణాన్ని అందిస్తుంది.
- మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు .. ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నాం.
- తెలంగాణ అంటే వ్యాపారం. తెలంగాణ ఎదుగుతోంది ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.







## లెవిన్ కు జీనోమ్ వ్యాలీ పురస్కారం

క్యాన్సర్ చికిత్సలో విశేషంగా కృషి చేసిన పెన్సిల్వేనియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బ్రూస్ ఎల్ లెవిన్ కు ప్రతిష్టాత్మక జీనోమ్ వ్యాలీ ఎక్స్ లెన్స్ అవార్డును ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 1700 కోట్ల పెట్టుబడులు



- బయో ఆసియా 2026 సదస్సు వేదికగా మంగళవారం తెలంగాణకు రూ. 1,700 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.
- హైటెక్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంతో ఎం ఓ యూ లు కుదుర్చుకున్నాయి. రానున్న ఐదేళ్లలో 8,250 ఉద్యోగావకాశాలు తెలంగాణ యువతకు లభించనున్నాయి.
- ఓపెల్లా హెల్త్ కేర్ తన జీసీసీ కార్యకలాపాలను 42వేల చదరపు అడుగులతో హైదరాబాద్ లో విస్తరిస్తోంది. ఏడాది లోపు 500 ఉద్యోగాలను ఈ కంపెనీ సృష్టించనుంది.
- ఈ కార్యక్రమంలో టీజీ ఐ ఐ సీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.



# డాటా సెంటర్ల రాయితీలపై అధ్యయనం చేయండి



- డాటా సెంటర్లకు వివిధ రాష్ట్రాలు ఇస్తున్న రాయితీలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో డాటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన సంస్థలు.. వారికి అవసరమైన భూమి, ఇతర వసతులపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- డాటా సెంటర్లకు భూ కేటాయింపులో హేతుబద్ధత ఉండాలని సీఎం సూచించారు.
- వివిధ ప్రాంతాల్లో డాటా సెంటర్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు సాగుతున్న భూ సేకరణపైనా అధికారులను సీఎం ఆరా తీశారు.
- భూ పరిహారం నిర్ణయం విషయంలో ఉదారంగా ఉండాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రైతులను పిలిచి మాట్లాడి వారు సంతృప్తి చెందేలా పరిహారం నిర్ణయించాలన్నారు. రూ.వేల కోట్లతో పెట్టుబడులు పెట్టే సంస్థలు భూమిపై పెట్టే పెట్టుబడి చాలా స్వల్పమన్నారు. కంపెనీలకు సకాలంలో భూమి, ఇతర వసతులు అందుబాటులో ఉంచితే త్వరగా పనులు పూర్తి చేసుకుంటారని సీఎం అభిప్రాయపడ్డారు.
- సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి స్పెషల్ సెక్రటరి అజిత్ రెడ్డి, ఐటీ శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో పరిశుభ్రతకు టాప్ ప్రయారిటీ ఇవ్వండి

**పురపాలక శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

> మూడు నగర పాలక సంస్థల పరిధిలో పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాను ప్రత్యక్ష పరిశీలనకు వస్తానని, ఎక్కడైనా చెత్త కనపడితే సహించనని హెచ్చరించారు.

- హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి నగర పాలక సంస్థల కమిషనర్లు తెల్లవారుజామున ఆరు గంటలకే క్షేత్ర పర్యటనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.
- నగరంలో కూడళ్లు, ఇతర ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రిక్, ఇతర కేబుళ్లు, సీసీ కెమెరాలు, ప్రకటనల బోర్డులు వాటిపై ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.
- నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రైవేటు భూముల్లోనూ మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.



- నెక్లెస్ రోడ్డు పక్కన పలు ప్రాంతాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు.
- ప్రకటనలకు సంబంధించి పెద్ద మొత్తంలో బోర్డులు కనిపిస్తున్నా ఆశించిన ఆదాయం రాకపోవడంపై అధికారులను ప్రశ్నించారు.
- ముంబయి, అహ్మదాబాద్, బెంగళూర్‌లలోని ప్రకటనల ఆదాయంతో నగరంలో వస్తున్న ఆదాయాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే కఠిన చర్యలు




- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రకటనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రకటనలకు 10 శాతం బోర్డులు కేటాయించాలి.
- పీపీపీ, ఇతర నమూనాల్లో ఆదాయం సమకూర్చుకునే అంశంపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. దానిని పరిశీలించిన ముఖ్యమంత్రి పలు సూచనలు, సలహాలు అందజేశారు.
- రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో వీధి దీపాల నిర్వహణ విషయంలో యూనికోడ్ సిస్టమ్ అనుసరించాలి.
- మూడు నగర పాలక సంస్థల పరిధిలోని పార్కుల వివరాలు సేకరించాలని.. వాటి అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం సూచించారు.

**17 ఫిబ్రవరి 2026**

MUMBAI CLIMATE WEEK

## ముఖ్యమంత్రి ముంబయి కి పయనం

- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు రాజధాని ముంబైలో మూడు రోజుల పాటు జరిగే ముంబై క్లైమెట్ వీక్ లో బుధవారం పాల్గొననున్న సీఎం.
- ఫిబ్రవరి 17 నుండి 19 మూడు రోజుల పాటు ముంబై క్లైమెట్ వీక్ అంతర్జాతీయ సదస్సు జరగనుంది.

## కొత్త వారికి ఒక రోజు శిక్షణ...

- రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్మన్లు, డిప్యూటీ ఛైర్మన్లతో త్వరలోనే ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తాను సమావేశానికి హాజరై నూతనంగా ఎన్నికైన వారితో మాట్లాడాతానని సీఎం తెలిపారు.
- సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనర్లు ఆర్.వి.కర్ణన్, సృజన, వినయకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# గ్రీన్ ఎనర్జీతోనే విప్లవం

- గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గ్రీన్ ఎనర్జీ ని తాము ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 30 లక్షలకు పైగా పంప్ సెట్ లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. ఈ శక్తిని బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు.
- మహారాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.
- బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం జరిగిన ఈ సమావేశంలో దేశంలోని పట్టణాలు, నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు.



- తెలంగాణ రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని తెలిపారు.




- ORR, RRR మధ్య ప్రాంతాన్ని ప్రధాన తయారీ జోన్‌గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

- రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధికి తెలంగాణను CURE, PURE, RARE జోన్‌లుగా విభజించినట్లు వివరించారు.
- హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (CURE)గా ప్రకటించగా, ORR, 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (RRR) మధ్య ప్రాంతాన్ని PURE జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి "చైనా +1" ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు.
- తెలంగాణ రాష్ట్రం రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తోంది. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైంది. ఈ ఏడాది అది 19,000 మెగావాట్లను దాటుతుందని అంచనాలున్నాయని వివరించారు.
- వాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత పరిస్థితిని క్లైమేట్ ఎమర్జెన్సీగా ముఖ్యమంత్రి అభివర్ణించారు.
- అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి సృష్టి, ఉత్పత్తి , వినియోగం పెంపు కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.



## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక

- పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలు, ప్రార్థనలు ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను పెంచుతాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని సీఎం అన్నారు. ముస్లీం సోదరులు రంజాన్ మాసం సంతోషంగా జరుపుకొని, అల్లా దీవెనలు పొందాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ఢిల్లీ టూర్

AI ఇంపాక్ట్ సమ్మిట్-2026 సందర్భంగా న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏర్పాటు చేసిన విందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.

## పెండ్లికి ఆహ్వానం

**19 ఫిబ్రవరి 2026**



ఢిల్లీలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సమేతంగా కలిసి తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి రావాలని ఆహ్వానించారు. మార్చి 5 న హైదరాబాద్ లో విక్రమాదిత్య వివాహం జరుగనున్నట్లు చెప్పారు.

**20 ఫిబ్రవరి 2026**

## ఏఐకి ప్రత్యేక మంత్రిత్వ శాఖ అవసరం



- ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
- ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్ లో సీఎం ప్రసంగించారు.
- ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైంది. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయి. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని అన్నారు.
- సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలి.
- దేశానికి తక్షణ జాతీయ ఏఐ రోడ్‌మ్యాప్ అవసరం. ఏఐ అభివృద్ధి ప్రతి దశలో సెమీకండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్ ఫారమ్‌లు, అప్లికేషన్లు భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలి.
- కేంద్రం-రాష్ట్రాల సమన్వయంతో జాతీయ "ఏఐ వార్ రూమ్" ఏర్పాటు చేయాలి. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది.
- స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలి. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే "ఏఐ స్టార్టప్ విలేజ్"ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.
- ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రికి విన్నవించారు.



# కాంగ్రెస్ లో ఉన్నది మెరిట్ కోటా మాత్రమే..

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వికారాబాద్ లో పర్యటించారు. అనంతగిరి హరితా రిసార్ట్ లో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతులకు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు.
  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు.
- దేశ స్వాతంత్ర్యం కు ముందు 140 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది.
- దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్.



- కాంగ్రెస్ తెచ్చిన స్వాతంత్ర్యం,ఇచ్చిన రాజ్యాంగం ను ఉపయోగించుకొని పుట్టిన పార్టీ లు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త భారత్ అంటున్నాయి.
- భారత దేశ ఆత్మ గౌరవం గ్రామాల్లో ఉందని నమ్మే పార్టీ కాంగ్రెస్.
- డీసీసీ అధ్యక్షులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
- జిల్లాకు అధిపతులమని డీసీసీ అధ్యక్షులు భావించవద్దు.
- డీసీసీ అధ్యక్షుల ప్రతి చర్యను గమనిస్తూనే ఉంటాం.
- కాంగ్రెస్ లో ఏ కోటా లేదు..మెరిట్ కోటా మాత్రమే ఉంటుంది.
- డీసీసీ అధ్యక్ష పదవి ని దుర్వినియోగం చేసుకోవద్దు..
- పార్టీ విశ్వాసాన్ని దెబ్బ తియ్యవద్దు.
- అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు,ప్రత్యర్థి పార్టీ కి ఉన్న తేడా 2 శాతం . అది పార్లమెంట్ ఎన్నికల కు 4 శాతానికి పెరిగింది.. మునిసిపల్ ఎన్నికల్లో 12 శాతానికి పెరిగింది.
- పార్టీని మరింత పటిష్టం చేయాలని సూచించారు.